





# సువార్త పండుగలు

# గా కదిలించిన పరిశుద్ధాత్ముడు



ఈ సభలు ఇంత మహిమకరంగా జరగడానికి సహకరించిన కైకలూరు మండలం, మండవల్లి, ఏలూరు, ముదినేపల్లి, కలిదిండి, ఆకివీడు, కాళ్ళ మండలం, ఉండి మండలం పాస్టర్ల ఫెలోషిప్ లకు ప్రత్యేక వందనాలు.

ఈ సభల కొరకు స్థలాన్ని అందుబాటులో ఉంచిన నాయుడుగార్కి అన్ని విధాల సహకరించిన కామినేని కృష్ణబాబుగార్కి వందనములు.

ఈ సభలలో అన్ని వర్గాలకు చెందినవారు వచ్చి ఆశీర్వదిం చబడ్డారు.

నవంబరు 6వ తేదిన ప॥గో॥జిల్లా భీమవరం బేతనీ బాలికోన్నత పాఠశాలలో ఐక్య సువార్తికుల మరియు సువార్తికురాండ్ర సదస్సు జరిగింది. 1000 మంది సువార్తికులు విచ్చేసారు. రెవ. సుజాన్ వాక్యపరిచర్య చేసారు. హాజరైన వారందరికీ "ఆత్మీయ ఎదుగుదల" అనే పుస్తకాన్ని బహుమతిగా అందజేసారు. సర్టిఫికెట్లను అందించారు. అందరికీ మంచి భోజన ఏర్పాట్లతో బాటు రాను పోను ప్రయాణ చార్జీలు ఇవ్వడంతో హాజరైన వారంతా తమతమ ప్రాంతాలకు సంతోషంగా తిరిగి వెళ్ళారు.




